RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | సంపుటి : 3, సంచిక : 162 | గురువారం మే 22, 2025 | పేజీలు : 4 | వెల : రూ.3-00



సబ్సిడీపై జీలుగు విత్తనాలు

4లో..



## దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర నిరుపమానం

- సీఎం రేవంత్ రెడ్డి


**వేద న్యూస్, హైదరాబాద్ :**

దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి కశ్మీర్ ఘటనల నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించామని చెప్పారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున “ఉగ్రవాద వ్యతిరేక దినం”గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పమని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకులపై కాల్పుల ఘటన, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. గతంలో యుద్ధం జరిగినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పాకిస్తాన్‌కు

మిగతా 4వ పేజీలో..

# కలెక్టర్ సంతకం ఫోర్జరీ!

- ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ టోకరా
- సుమారు30 మంది వద్ద నుంచి రూ.25 వేలు చొప్పున వసూలు
- ఏకంగా జిల్లా పాలనాధికారి పేరుతోనే మోసం
- వరంగల్ జిల్లా కలెక్టర్ ఫేక్ సిగ్నేచర్ తో నిరుద్యోగులకు వల
- లబోదిబోమంటున్న నిరుద్యోగులు
- జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని వేడుకోలు


INTEGRATED DISTRICT COLLECTORATE HEAD OFFICE
H.NO.2-12-242/1 VidYaranya puri Lower Tank band.HYD 500063
http://www.ghmc.gov.in/ [CDMA].
TELANGANA RISING

Reg:No:Dc/F-197103[DC-8902/F]

Date . 24-04-25

Appointment

Dear sir\Madam: Siraboina Narasimha Age[23] S\O Venkateshwarlu Resident of Warangal has appointment by Public source of collector appointment by widow pension section computer operator In D.C Head Office Basic salary Payable Gross Rs:25.000\Twenty five thousand Rupees Only included ESI and EPF benefits In Tresure of MEPMA Department survkshan guilde line which supported by the [GHMC] Joining at the Date:21-05-2025 After 6 months Lic insurence cutting 1500rs\

However, Your Date of appointment will be concred by the day, Reported site in charge\office your must submited valid Aadhar, DOB,Bankaccount passbook copy, two passport size photo for job confirmation latter also Instucted by polite, sincere and regular to your Duties for [D.C.H.F] any violation or Indiscipline behaviour May be lead to terminate Your appointment.....

with best regards and warm wishes..

Ms: Dr. Satya Sharada IAS.
...ct Head Office.

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఏకంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంతకంతో ఫేక్ అపాయింట్ మెంట్ కాపీ ఇచ్చాడు ఓ ఘనుడు. జనం అమాయకత్వాన్ని పెట్టుబడిగా మార్చుకొని అక్రమాలకు తెర తీస్తున్నారు. ఉద్యోగాలను ఎరగా వేస్తూ అందినకాడికి దోచేస్తున్నారు. సమాజంలో నిత్యం ఇలాంటి ఎన్నో రకాల మోసాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా ఇలాంటి ఓ మోసమే వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది.

### 7 లక్షల 50 వేల రూపాయలు వసూలు..?

వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో పెన్షన్ విభాగం కంప్యూటర్ ఆపరేటర్ గా కాంట్రాక్ట్ బేస్ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం జరిగింది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 30 మంది వద్ద రూ.25 వేల చొప్పున వసూలు చేసి వరంగల్ జిల్లా కలెక్టర్ సంతకంతో అపాయింట్మెంట్ లెటర్స్ రెడీ చేసి ఇచ్చినట్లు తెలుస్తోంది.కాగా మే21 బుధవారం ఉద్యోగంలో చేరావచ్చని..ఆ అపాయింట్మెంట్ లెటర్లతో పేర్కొన్నారు. కాగా, ఎవరైతే ఫేక్ అపాయింట్మెంట్ లెటర్ తీసుకున్నారో వారు కలెక్టరేట్‌కి

మిగతా 4వ పేజీలో..

## కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియంలో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగురాష్ట్రాలకి 811 టియమ్‌సిలు కేటాయించగా 512 టియమ్‌సి(66శాతం)లు ఆంధ్రకి 299 టియమ్‌సిలు (34శాతం) తెలంగాణకి అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేసారని మన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా నేను నిపుణులు, న్యాయ కోవిద్దుల సలహాలు తీసుకొని కృష్ణ జలాల పంపకంలో 70శాతం తెలంగాణకి తీసుకొచ్చేలా కేసు రిఓపెన్ చేపించి ట్రేబ్యునల్‌కి

మిగతా 4వ పేజీలో..

# 27 మంది మావోలు హతం..!

- అలిపిరి పేలుడు సూత్రధారి మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి
- 2026 మార్చి 31నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం అంటూ ట్వీట్ చేసిన కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై 20 ఏళ్ల క్రితం తిరుపతి సమీపంలోని అలిపిరిలో హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. మనం ఇప్పుడు మావో యిస్టులుగా పిలుచుకుంటున్న నాటి నక్సలైట్లు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. అప్పటికే 9 ఏళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఆ తర్వాత అప్రహతిహతంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏపీకి మరోమారు సీఎంగా పనిచేస్తున్నారు.

నాడు కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళుతున్న చంద్రబాబుపై నక్సలైట్లు క్లెమోర్ మైన్లు పెట్టి పేల్చారు. ఈ దాడికి నాటి నక్సల్స్ ఉద్యమంలో గెరిల్లా పోరాటానికి నాందీ పలికిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న తాజాగా బుధవారం ఛత్తీస్ గఢ్‌లో జరిగిన ఎన్ కౌంటర్‌లో హతమైపోయాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల వరంగల్‌లోని ఇప్పటి ఎన్ఐటీ నాటి ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివి ఆ తర్వాత నేరుగా నక్సల్స్ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చేశాడు.



మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు



మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు ఫైల్ ఫోటో


ఎంట్రీ ఇవ్వడంతోనే గెరిల్లా పోరాటాలకు తెర లేపిన నంబాల కీలక రాజకీయ నేతలను టార్గెట్ చేస్తూ సాగాడు.

దండకారణ్యంలో కీలక భూమిక పోషించిన నంబాల మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు మావోయిస్టులను సమూలంగా ఏరివేసేందుకు భారీ ఆపరేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే మావోయిస్టులకు పెద్ద ఎత్తున దెబ్బలు తగలగా తాజాగా బుధవారం చత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో నంబాల కూడా ఉన్నట్లు నంబాలపై రూ.1.5 కోట్ల మేర రివార్డు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

### నంబాల కేశవరావు మృతిచెందినట్టు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ట్వీట్

నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో, మన





భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి. వారిలో సీపీఐ-మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు..నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా భారతదేశం చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హెూదా కలిగిన నాయకుడిని మన దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. ఈ ప్రధాన పురోగతికి మన ధైర్యవంతులైన భద్రతా దళాలు మరియు ఏజెన్సీలను నేను అభినందిస్తున్నాను. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత, 54 మంది నక్సలైట్లను అరెస్టు చేశారని మరియు 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని పంచుకోవడానికి కూడా సంతోషంగా ఉంది. 2026 మార్చి 31కి ముందు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోడీ ప్రభుత్వం సంకల్పించింది. అంటూ ట్వీట్ చేశారు.

## జూన్‌లోనే 3 నెలల రేషన్..!

- పంపిణీ చేయాలని కేంద్రం ఆదేశాలు
- సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర సర్కార్ కసరత్తు
- 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరమని అంచనా

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**


హైదరాబాద్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు. వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ లెటర్ రాశారు. 31లోగా లబ్ధిదారులకు రేషన్‌అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్‌సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### 5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరం

రాష్ట్రంలో మే నెల కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల

మిగతా 4వ పేజీలో..







## దేశంలో అత్యంత చెత్త మునిసిపాలిటీ మీర్ పేట..!

4వ పేజీలో..

# టీ వ్యాపారికి సన్మానం


**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ .రాజేంద్రప్రసాద్ భారతి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోగత 30 సంవత్సరాల నుంచి టీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తు అందరి మనలను పొందినటువంటి వేల్పుల రవిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వరంగల్ బస్ స్టాండ్ లో టీ వ్యాపారం గుమస్తాగా పని చేస్తూ రామన్నపేటలో గత 12 సంవత్సరాల నుంచి సొంతంగా టీ కొట్టు ఏర్పాటు చేస్తూ అందరి మనల్ని పొందుతూ టీ వ్యాపారం చేస్తూ సంసార జీవనం గడుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ఆశీస్సులు అలాగే భవిష్యత్తులో ఇంకా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ ఆర్గనైజర్ శ్రవణ్, మెంబర్స్ పడిశాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**వేద న్యూస్,శాయంపేట:**



పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. శాయంపేట లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 37 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ. 16,70,000 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటు కవిత్వంలో..ఇటు సినీగీత రచనలో..

**వేద న్యూస్, డెస్క్:**

ఆధునిక తెలుగు సాహిత్యరంగంలో కవిగా ఆయన ముద్ర పదిలం. గీతరచయితగా ప్రత్యేకం..లలిత లలిత భావగంధాలు అతని కవితల్లో తొణికిసలాడతాయి. మధుర మధుర మకరందాలు ఆయన పాటల్లో పొంగిపొరలుతాయి. కడలి శబ్దతరంగాలు ఆయన ప్రసంగాల్లో పరవళ్ళెత్తుతాయి. ఆయన పాఠాలు విద్యార్థుల ఉజ్జ్వల భవితకు దారిదీపాల్లా నిలుస్తాయి. ఆయనే కవి, సినీగీతరచయిత, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయులు తిరునగరి శ్రీనివాసస్వామి.

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా శ్రీనివాసస్వామికి చిన్నప్పటినుంచే సాహిత్యం పట్ల ఆసక్తి ఎక్కువ. విద్యార్థి దశలోనే ఆయనలోని సృజనాత్మకతాశక్తి పురులు విప్పింది. సరికొత్త అభివ్యక్తిని అలవరుచుకుంది.

నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాసస్వామికి తన చుట్టూ ఉన్న సమాజం, తన కుటుంబ పరిస్థితులే కవితావస్తువులయ్యాయి. కన్నీటి జీవితాలను, అస్తవ్యస్తమైపోతున్న దేశపరిస్థితులను చూసి కవితలు రాయడం మొదలుపెట్టాడు.

శ్రీనివాసస్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లా (ప్రస్తుత జగిత్యాల జిల్లా) కోరుట్ల మండలంలోని గుంలాపూర్ గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు రామానుజస్వామి,లక్ష్మి. గుంలాపూర్ కు సమీపంలో ఉన్న మోహన్ రావు పేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నారు. ఆ తరువాత ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగు, ఆంధ్ర సారస్వత పరిషత్తులో పండిత శిక్షణ పూర్తి చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించారు. ప్రస్తుతం ఎకీన్ పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు.



–సాహిత్యప్రస్థానం..

7వ తరగతి చదువుతున్నప్పటి నుంచే కవిత్వరచన మొదలుపెట్టారు శ్రీనివాసస్వామి. తన ఇంటి ముందున్న బచ్చలిచెట్టుపై తొలిసారిగా రాసిన కవిత..తనకు తెలియకుండానే మాత్రాఛందస్సులో తిశ్రగతిలో సాగిపోవడం విశేషం..

**'మా ఇంటికి ముందున్నది**
**మరపురాని తరువొక్కటి**
**మాకేమో సిరి బచ్చలి**
**మా ఇంటికి అది నెచ్చెలి'**

అంటూ లేతవయసులో తన మనోనేత్రంతో చూసిన బచ్చలి చెట్టుపై అందమైన గేయం ఇలా పరిమళించింది..అయితే..తాను రాసిన గేయాన్ని మొదటిసారిగా చూసిన ప్రముఖకవి శ్రీశ్రీగాదె శంకరకవి మెచ్చుకుని మాత్రాఛందస్సుపై దృష్టి సారిస్తే అద్భుతమైన గేయకవిగా రాణిస్తావని ఆశీర్వదించి గేయరచనలో మెళకువలు చెప్పారు. సూచనలు చేశారు. ఆ తరువాత ప్రముఖకవి, అవధాని డా.అందె వేంకటరాజం ప్రోత్సాహంతో, ఆశీస్సులతో కవిగా తన ప్రత్యేక ప్రస్థానాన్ని ప్రారంభించారు. తాను విద్యార్థి దశలో రాసుకున్న కవితలన్నింటిని 'ఆలోకనం' పేరుతో 1994 లో ప్రచురించారు. అందులో గేయాలు, వచనకవితలున్నాయి..అవి మహాకవి డా.సి.నారాయణరెడ్డి ప్రశంసలందుకున్నాయి..

**'ఇత్తడి తళతళలను కనుగొని**
**పుత్తడియని అనుకున్నాను**
**పుత్తడినే ఇత్తడి అనియెడు**
**చెత్తమతుల కనుగొన్నాను'**

వంటి గేయపంక్తులు ఆయనలో కవితాభివ్యక్తిని సహస్రముఖాలుగా దర్శింపజేస్తుంది. ఇత్తడి మెరుపులను చూసి బంగారమని భ్రమపడే సహృదయతను గూర్చి చెబుతూనే, బంగారాన్ని కూడా ఇత్తడి అని చెప్పే నీచబుద్ధులకు కూడా తన కవితలతో చురకలంటించాడు.

**– అలాగే..**

**'అల్లనల్లనసాగు**
**పిల్లతెమ్మెరసోకిజి**
**మెల్లమెల్లగనూగుజి**
**పైరుపచ్చలతాకిజి**
**ఉల్లమంతా సిరుల**
**జల్లులో తడువంగ**
**హృదయమంతా విరుల**
**వెల్లువల సాగంగ...'**

అంటూ పచ్చని ప్రకృతి రమణీయతకు పరవశించి సాగిన ఆయన గేయకవిత విశ్వనాథ వారి కిన్నెరసానిని తలపిస్తుంది. ఔరా! అనిపిస్తుంది. సమత, అభివ్యక్తి, శిల్పం, ప్రాసాదం, మాధుర్యం వంటి కావ్యగుణాలు కమనీయంగా, పరమ రమణీయంగా ఈ గేయంలో కనిపిస్తాయి. మానవతకు జోత చేసిన కవిత తనదని ఈ గేయం చదివితే తెలుస్తుంది.

ఇంకా..ఇందులోని 'భీష్మించిన గ్రీష్మం', 'మాతృమూర్తి', 'వసంతం' వంటి గేయాలు గొప్ప భావుకత్వాన్ని, ఆయనకున్న మాత్రాఛందోపటిమను స్పష్టం చేస్తాయి. ఈ కవితాసంపుటిని తన గురువు అందె వేంకటరాజంకే అంకితం చేశారు.

తాను రాసిన లలితగీతాలను, ప్రైవేటు పాటలను ఒక మాలగా గుచ్చి 'వెన్నెలవాన' సంపుటిగా 2019 లో ప్రచురించారు. ఇది కూడా మహాకవి డా.సి.నారాయణరెడ్డి, జాతీయ పురస్కార గ్రహీత డా.సుద్దాల అశోక్ తేజ వంటి కవుల ప్రశంసలందుకుంది.

**'మనిషి గుండెలోతులలో ఏమున్నది?**
**మనిషి మూగరోదనలో ఏమున్నది?**
**ఏనాటికి తీరని ఒక వెత ఉన్నది**
**ఎవ్వరికీ వినిపించని కథ ఉన్నది'**

మనిషి గుండెలోని లోతుని, మూగవేదనను గూర్చి ఎంతో అద్భుతంగా చెప్పారీపాటలో..ఆగిపోని కన్నీటి కథలను, వెతలను అక్షరీకరించిన తీరు ఇందులో కనిపిస్తుంది. కరుణకు, కాఠిన్యానికి మధ్య ఉన్న వ్యత్యాసాల్ని చెబుతూనే కరుణ కఠినంగా మారిన తీరును, కాఠిన్యంగా కరుణలా ప్రవహించిన తీరును భావగంభీరంగా చెప్పారు. అక్షరసత్యాలుగా అందించారు.

**ఇంకా..**

**'చక్కని హృదయం ఎక్కడ ఉంటే**
**అక్కడ నేనుంటాను**
**ఎక్కడైన అన్యాయం జరిగిన**
**తప్పని చెబుతుంటాను**
**రాపిడి లేక వజ్రానికి**
**మరి మెరుపే రాదంటాను**
**ఆవిరితోనే మేఘానికి**
**ఒక ఆకృతి కలదంటాను'**

అని మానవతాదృక్పథంతో నడిచే కవి అవినీతి కనబడితే ఎలా రగిలిపోతాడో, మంచి కనబడితే ఎలా కరిగిపోతాడో ఈ పాటలో చెబుతాడు. ఇవే కాక..'మంచికొరకు తపించు మంచులాగ ద్రవించు', 'పాటలోన పల్లవివై తోటలోన మల్లికవై' వంటి పాటలెన్నో ఇందులో ఆణిముత్యాలుగా మెరుస్తాయి..ఈ పాటల సంపుటిని ప్రముఖకవి, విమర్శకులు డా.టి.శ్రీరంగస్వామికి అంకితం చేశారు. ఇవేకాక..'అక్షరం నా ఆయుధం', 'పలుకులమ్మపదాలు', 'కలం నా చిరునామా' వంటి ఆరు కవితాసంపుటాలను ప్రచురించారు. అనేకానేక సాహిత్య వ్యాసాలూ రాశారు.

**'సద్బుద్ధి సద్విద్య**
**సచ్ఛీల గమనమ్ము**
**కావ్యరచనాశక్తిజి**
**నిండుగా నాకిమ్ము**
**ఓ పలుకులమ్మా!'**

అంటూ..సూక్తుల్లా పరిమళించే గేయకవితాపంక్తులు 'పలుకులమ్మ పదాలు'లో దర్శనమిస్తాయి. భలేగా అనిపిస్తాయి..పరవశింపజేస్తాయి..

ఆయన విద్యార్థి దశలోనే రాసిన 'అక్షరాలు నేర్వగ రారండీ అక్షరాలు నేర్చి మునుముందుకు సాగండీ' అనే లలితగీతం ప్రసిద్ధ లలితసంగీత దర్శకులు, గాయకులు ఎం.చిత్తరంజన్ గారు పాడడం, ఆకాశవాణిలో ఎన్నోసార్లు ప్రసారం అవ్వడం గొప్ప విషయం. విద్యార్థికవిగా ఆకాశవాణిలో దక్కిన అరుదైన గౌరవమది. ఆయన ఎన్నోసార్లు ఆకాశవాణిలో, దూరదర్శన్ కవితాగానాలు, ప్రసంగాలు చేయడం మరో విశేషం..మాత్రాఛందస్సుపై విశేషమైన అధికారమున్న శ్రీనివాసస్వామి గజళ్ళు, రుబాయిలు కూడా రాసి ప్రముఖుల నుంచి ప్రశంసలు, సత్కారాలు అందుకున్నారు.

**సినీప్రస్థానం:**

శ్రీనివాసస్వామి కలం బలం తెలిసిన ప్రముఖ సినీదర్శకుడు పులిఅమృత్ తాను దర్శకత్వం వహిస్తున్న 'ఈ తీర్పు ఇల్లాలిది'(2007) సినిమాలో పాట రాయవలసిందిగా ఆహ్వానించాడు. మహిళామనుగడకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసే అద్భుతమైన ప్రబోధగీతాన్ని ఇందులో రాశారు.



అదీ బాణీకి..

బాణీకి అలవోకగా, అవలీలగా అరగంటలో పాట రాసి శభాష్ అనిపించుకున్నాడు..సన్నివేశానికి ఎంతో ఇంపుగా ఒదిగిపోయే ఆ పదాలు హృదయాన్ని తట్టిలేపుతాయి. పట్టి ఊపుతాయి..

'మమతకోసం కరిగినీరై సాగే ఓ మహిళా!
మనసులేని మృగాలవైనం ఇంకా సహింతువా!

**ఎడారిలోనే సుమాలు పూచే**
**సమయమొస్తుందీ**
**దిగులులేని బతుకు నీకు**
**సొంతమవుతుంది**
**కఠోరమైన నిజాలలోనే**
**అందముంటుందీ**
**అలుపు లేని పయనమందే**
**గెలుపు వుంటుంది**
**సమాజమందు అమానుషత్వం**
**పెరిగేపోయిందీ..**
**పిడుగులలాంటి అడుగులు వేస్తే**
**పరుగే తీస్తుంది..'**

అంటూ కుటుంబంలో ఎదురయ్యే సమస్యలకు భయపడవద్దని, కష్టాలు చాలా చిన్నవని, నీరు లేని ఎడారిలో కూడా పూలు పూచే రోజులొస్తాయని, అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయని చెబుతారు. పిడుగులలాంటి అడుగులతో ముందుకు సాగమని బోధిస్తారు. మనసులేని మనుషులున్న ఈలోకంలో మనం ధైర్యంగా ముందుకు సాగాలి..అవినీతిని ఒక కంట కనిపెడుతూ,దాని పనిపడుతూ ఎదురీదాలని చెబుతారు..

ఇలా ఈ పాట దర్శకుడు పులిఅమృత్ కి చాలా సంతృప్తినిచ్చింది. సినిమాకే మంచి పేరు తెచ్చిపెట్టింది..దానితో పులిఅమృత్ తన మరో సినిమా అయిన 'లెనిన్'(2012)లో కూడా అద్భుతమైన స్నేహగీతాన్ని రాయించారు.

**'ఈనాటి అనుబంధమేనాటిదో –విధి**
**ఎందుకు మాయచేసెనో**
**పసి మనసులు గాయమాయెనో**
**జననానికి పరమార్థం**
**స్నేహంలోనే వున్నది**
**కిరణంలా భాసించే**
**స్నేహమే కదా పెన్నిధి**
**హరివిల్లులా సొగసైనది**
**విరిజల్లులా విలువైనది**
**శోకాన తోడుగా నిలిచేటిది**
**లోకాన స్నేహమే**
**ముమ్మాటికీ..'**

స్నేహం గురించి ఇంత రమ్యంగా, సౌమ్యంగా, శ్రావ్యంగా, మధురంగా చెప్పిన సినీకవి ఇంకొకరు లేరనిపిస్తుంది ఈ పాట వింటే..స్నేహం విడిపోయినపుడు స్నేహితులిద్దరు బాధపడుతూ వారి గతకాలపు జ్ఞాపకాలను తలచుకుంటూ స్నేహం విలువను మనఃపూర్వకంగా తెలుసుకుంటూ ఉంటారు. స్నేహం కిరణంలా భాసిస్తుందని, హరివిల్లులాగా సొగసైనదని,కష్టాల్లో మనకు అండగా, తోడుగా ఉండేది స్నేహమేనని గొప్పగా చెబుతారు.

ఇంకా..బాసర సరస్వతీ మాహాత్మ్యం సినిమాలో రాసిన 'ఇదే ఇదే బాసరా పలుకులమ్మ శ్వాసరా', 'శ్రీవాణీ నిను కొలిచితిమమ్మా సద్గతినీయమ్మా' వంటి పాటలు బాసర సరస్వతీదేవి మహిమలను, క్షేత్రప్రాశస్త్యాన్ని చాటిచెబుతాయి. 'ప్రేమతో' సినిమాలోని 'నీతో ఉంటా నిజంగా..నీ ప్రేమే ఒక వరంగా..నీ చూపెంతో సుఖంగా..నీలో నేనే సగంగా' వంటి ప్రేమగీతాలు కూడా సూపర్ హిట్ గా నిలిచాయి..దాదాపు 30 కి పైగా సినిమా పాటలు, 500కి పైగా లలితగీతాలు రాసిన శ్రీనివాసస్వామి చిన్నవయసునుంచే కవితలపోటీల్లో ప్రథమబహుమతులు గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయి సినారె పురస్కారం, విజ్ఞానసుధ వారి కళాసాహితి పురస్కారం, కాళోజి కవితాపురస్కారం మొ. పురస్కారాలందుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు సంపాదించుకున్నారు. కవిగా, గీతరచయితగా, అధ్యయనశీలిగా తన సాహిత్యప్రస్థానాన్ని కొనసాగిస్తున్న తిరునగరి శ్రీనివాసస్వామి ఒక నిత్యచైతన్యప్రవాహం.



## రైల్వేతో ముడిపడి ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే




**వేద న్యూస్, కాజీపేట :**

కాజీపేట 47 వ డివిజన్ పరిధిలోని బూడిది గడ్డ, బాపూజీ నగర్ ఏరియాలో గత రెండు రోజులుగా కురిసిన వర్షపు నీటి వల్ల డ్రైనేజీ వాటర్ నిండిపోయి ఇండ్లలోకి ప్రవేశిస్తుండడంతో డ్రైనేజీ నీళ్ల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని 47 డివిజన్ కాంగ్రెస్ నాయకులు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే ఎమ్మెల్యే సమస్యపై స్పందించి నగర కమిషనర్ తో మాట్లాడారన్నారు. ఈ డ్రైనేజీ రైల్వే ఆధీనంలో ఉంది కనుక రైల్వే వారితో మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచన మేరకు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అక్కడ డ్రైనేజీ వాటర్ సమస్య సామరస్యానికి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ రైల్వేను కోరామని తెలిపారన్నారు. ఇదే విషయంపై రైల్వే అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి డ్రైనేజీ కల్వర్టు సమస్యలను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం రైల్వే అధికారులు నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తానని త్వరలోనే పనులు ప్రారంభించుకోవాలని రైల్వే అధికారులు, మున్సిపాలిటీ అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్, కాంగ్రెస్ నాయకుడు మైసరపు సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ షఫీ కార్డియాలోజిస్ట్ ఎండి సర్జన్**

**వేద న్యూస్, శాయంపేట:**

ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగాలని ప్రజ్వల్ సీనియర్ కార్యకర్త ఎస్కే గౌస్ అన్నారు.శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మెడికవర్ శరత్ ఐ విజన్ సంయుక్తంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్కే గౌస్ మాట్లాడుతూ రైతులు శారీరక ంగా మానసికంగా అనేక పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురైనటువంటి సందర్భాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కొరకై ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామా లలో ఏర్పాటుచేసి రైతుల ఆరోగ్య పరిరక్షణ కొరకై పాటుపడు తుం దని అన్నారు. ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడికవర్ శరత్ ఐ విజన్ సహకారంతో గ్రామంలో 135 మందికి పరీక్షించగా ఇందులో 35 మందికి కంటి పరీక్షలు ఉచితంగా చేయునట్లు వారు తెలిపారు. ఈసీజీ , టుడికో 45 మంది పరీక్షించుకోవడం జరిగిందని అన్నారు .ఇంతటి సహాయ సహకారాలు అందించిన మెడికవర్ హాస్పిటల్ శరత్ ఐ విజన్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో నవయుగ పాలకవర్గ సభ్యు లు కర్ర ఆదిరెడ్డి ,గ్రామ కార్యదర్శి కిరణ్, మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ ఎండి సర్జన్ ,డాక్టర్ షఫీ, జనరల్ సర్జన్ డాక్టర్ జిన్నత్ రెడ్డి ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుమంత్ ,పియు మేనేజర్ గుడిమల మానస చౌదరి, గ్రామ క్షేత్ర కార్యకర్తలు రవిచంద్ర, పోతు సునీల్ ,వంశీ , ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది రాజీవ్ గాంధీ

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది.భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్ లో చిత్రపటానికి,రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహా నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ.వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటాం అని అన్నారు.ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ లు ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు,గ్రామ శాఖ,మండల కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ, కిసాన్ సెల్,ఐఎన్ టియుసి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో మంచితనం ఉన్నవారికి అవకాశాలు

**వేద న్యూస్, శాయంపేట:**




**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

త్వరలో జరగనున్న స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని ఎస్వీకేకే వేడుకల మందిరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు అయినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్, నాయకులు చిట్టి రెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, వలి హైదర్ ,చిందం రవి, బాసాని మార్కండేయ, బాసాని శాంత రవి, నిమ్మల రమేష్, తక్కల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# "బలగం" కథ రిపీట్

**- 60 ఏళ్ల వయసులో కలిసిన అన్నదమ్ములు - పంతాలు వీడి ఐక్యతా రాగం**

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**



బలగం సినిమా స్టోరీ రియల్ లైఫ్ లో రిపీట్ అయింది.. చిత్రంలో చివర క్లైమాక్స్ కు అన్నదమ్ములు కలిసి పోగా, అదే మాదిరిగా అన్నదమ్ములు విభేదాలతో దూరం కాగా, ఇప్పుడు కలిసిపోయారు. వివరాల్లోకెళితే.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో అన్నదమ్ముళ్లు మామిండ్ల నాగయ్య, మామిండ్ల రాములు చిన్న చిన్న విభేదాలతో 10 ఏళ్ల కింద విడిపోయారు. ఒకే గ్రామంలో ఉన్నా అన్నదమ్ముళ్లు మాట్లాడుకోవడం లేదని, ఇద్దరిని ఎలా అయినా కలపాలని నాగయ్య కుమారుడు శ్రీనివాస్ ఎన్నో సార్లు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఇదిలా ఉండగా, నాలుగు రోజుల క్రితం ఒక రోడ్డు ప్రమాదంలో నాగయ్య, రామయ్యల మేనల్లుడు కూన తిరుపతి మరణించగా.. మూడు రోజుల కార్యానికి అన్నదమ్ముళ్లు ఇద్దరు హాజరయ్యారు. ఈ క్రమంలో ఇద్దరిని కలపాలని శ్రీనివాస్ వారి పాత రోజులను, జ్ఞాపకాలను గుర్తు చేయడంతో ఇద్దరు కన్నీరు పెట్టుకున్నారు. ఆరు పదుల వయసులో, కాటికి వెళ్లే ముందు పంతాలు ఎందుకని ఇకనుండి అయినా కలిసి బ్రతుకుదామని, యోగక్షేమలు అడిగి తెలుసుకొని ఆలింగనం చేసుకొని కంట తడి పెట్టుకున్నారు.

## రక్తం కొరత లేని సమాజాన్ని నిర్మిద్దాం

**- జేడీ లక్ష్మీనారాయణ**
**- మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ నుండి రక్తదాతలకు ఘన సన్మానం**



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి:**

రక్తదాతలకు మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ నుండి ఘన సన్మానం జరిగింది.భువనగిరి యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో మాతృదేవోభవ పితృదేవో భవ సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం జరిగింది.ఆ సంస్థ ఆరో వార్షికోత్సవం సందర్భంగా రక్త దాతలకు పురస్కారాన్ని అందజేయడం కొరకు సి.బి.ఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ,జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.మునిర్ అహ్మద్ షరీఫ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త కొరత లేని సమాజం కోసం ప్రతిఇంటికి ఒక రక్త దాత తయారు కావాలని సూచించారు.కృత్రిమ మేధాశక్తిని తయారు చేయవచ్చు కానీ మానవరక్తం కృతిమంగా తయారు చేయలేము కాబట్టి ప్రతి ఒక్క యువతి, యువకుడు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్తదానం చేయా లని వారు అన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కు చెందిన రక్తదాతలు సామ మధు, కిరణ్,సందీప్,వేణు,కొత్తపల్లి సైదులు,రాజేష్, సాయినాథ్, కె.సైదులు,షారోజ్ బాబా,లింగ రాజు, పవన్, షేక్ ఖలీల్,షేక్ సోహెల్ లతో పాటు పలువురు రక్తదా తలకు మెమొంటో ఇచ్చి, శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి యాదాద్రి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్. నరసిం హారెడ్డి,సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక యువజన సంఘం ఆల్ ఇండియా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ లతోపాటు మాతృదేవోభవ, పితృదేవో భవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం..ప్రాణాలు కాపాడుదాం



వేద న్యూస్, వరంగల్ టౌన్ :

రక్తదానం చేయడమంటే ఇతరుల ప్రాణాలను కాపాడటమే అని లీఫోర్డ్ హెల్త్ కేర్ ఉద్యోగి అడుప మనోజ్ అన్నారు. బుధవారం తన స్నేహితుడి కుటుంబంలో ఒక్కరికి అత్యవసరంగా రక్తం అవసరం అని తెలుసుకొని వెంటనే వెళ్లి రక్తదానం చేశారు. రక్తం దానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, అపోహలు తగ్గించుకుని రక్తదానం చేసేందుకు ముందుకు వస్తేనే రక్తం కొరత తీరి, ఎన్నో ప్రాణాలు నిలబడే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనోజ్ తెలిపారు.

## కాజీపేట డీ మార్ట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

**వేద న్యూస్, కాజీపేట :**



కాజీపేట లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపాన ఉన్న డి మార్ట్ వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెందాడని కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇట్టి వ్యక్తి తెల్లని జుట్టు, తెల్లని గడ్డం కలిగి ఉండి, బ్లూ కలర్ చొక్కా, సిమెంట్ కలర్ ప్యాంటు, బ్రౌన్ కలర్ బెల్ట్ ధరించి ఉన్నాడనీ, ఎత్తు 5'5", చామన ఛాయ రంగు ను కలిగి ఉన్నాడన్నారు. ఇట్టి మరణించిన వ్యక్తి గురించి వివరాలు తెలిసినచో 8712685122, 8712509781, 8712685008 కాజిపేట పోలీస్ నంబర్లకు సంప్రదించగలరన్నారు.

## సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ



**వేద న్యూస్, శాయంపేట:**

దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి, కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయి తీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. అతిపి న్న వయసులోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించి, దేశ భవిష్యత్తుకు నాడు నాటిన మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. యువతలో శక్తివంతమైన మార్పును కోరుకున్నారని గుర్తు చేశారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శానం కుమార స్వామి, మారపెల్లి కట్టయ్య, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, రంగుబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం




**వేద న్యూస్, కాజీపేట :**

తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయ కత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూని యన్( హెచ్143) హనుమకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి మస్క పురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్ర మం బుధవారం కాజీపేట మీడియా పాయింట్ లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుధాకర్, రాజ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహి ంచిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను,ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తిని రాజేందర్, అలువల నరేందర్, కటుకూరి రవి కుమార్, కే. కుమారస్వామి, ఆదర్శ్, బి. వెంకట్ స్వామి, టి. శ్యామ్, బుర్ర శ్రీనివాస్, షకీర్, కె. కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

గురువారం మే 22, 2025

## నేడు సంతోష్ నగర్ దేవాలయంలో
# హనుమాన్ జయంతి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**



సంతోష్ నగర్‌లోని పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, గురువారం నాడు హనుమాన్ జయంతి విశేష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సంతోష్ నగర్ దేవాలయ ప్రధాన అర్చకులు నల్లదిగ శ్రీనివాసాచార్యులు తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియా వారితో మాట్లాడుతూ ఉదయం అభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అనంతరం నివేదన 9 గంటల నుండి 10 గంటల వరకు జూబ్లీహిల్స్ అన్నమయ్య సేవా ట్రస్ట్ 25 మంది భక్త బృందంతో హరినామ సంకీర్తన భజన 10 గంటల నుండి విశ్వేక్సెన ఆరాధ శుద్ధి పుణ్యా వాచనం రక్షాబంధనం భక్తులందరి గోత్రనామాలతో శ్రీ అభయాంజనేయ స్వామికి లక్ష తమలపాకులతో పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారికి నివేదన మంగళ శాసనం తిరునక్షత్ర తన్య విన్నపం ప్రసాదాల వితరణ అర్చనలో పాల్గొనే భక్తులు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని శ్రీనివాసచార్యులు కోరారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు

**వేద న్యూస్, శాయంపేట:**



భూమి సారం అందించే జీలుగు విత్తనాలు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి గంగాజమున నేడొక ప్రకటనలో తెలిపారు. శాయంపేట మండలానికి ఈ వానాకాలంలో వేసుకోడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై పిఏసిఎస్ శాయంపేటకు 266 బస్తాలు, ప్రగతి సింగారంలో ఉన్నటు వంటి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి 233 బస్తాలు కెటాయించడం జరిగిం దని తెలిపారు. ఒక్కో బస్తా 30 కిలో లు ఉండగా, బస్తా ధర రూ.2137. 50 పైసలుగా ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.ఇందుకోసం రైతులు తమయొక్క పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు ల జిరాక్స్ ప్రతులను ఆయా సెంటర్లలో సమర్పించి విత్తనాలు కొనుగోలు చేయవలిసిందిగా తెలిపారు.పచ్చి రొట్ట ఎరువులైన జిలుగు వాడడం వల్ల పంటలకు,నేల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయి.ఇవి ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయంలో, మట్టిని మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి అన్నారు.ఇవి గాలిలోని నత్రజనిని గ్రహించి మట్టిలోకి తీసుకువెళ్తాయి. తద్వారా తదుపరి పంటకు కావాల్సిన నత్రజని మొక్కలకు అందుతుంది అన్నారు.మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి, మట్టి జీవక్రియలను ఉత్తేజితం చేస్తాయి.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి అన్నారు.సేంద్రియ పదార్థం పెరిగి, మట్టి సూత్రధర్మాలు పెరిగి, నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందనీ వివరించారు.కొన్నిరకాల హానికర పురుగులను నియంత్రించేందుకు ఉపయోగపడుతుంది అన్నారు. మండలంలోని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మృత్యుదూత క్యాన్సర్!

- మౌనంగా వ్యాప్తి.. కరోనా కంటే ప్రమాదకారి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా:**

కొవిడ్-19 మహమ్మారి వచ్చినప్పుడు ప్రపంచమంతా అతలాకుతలమైంది. జనం భయభ్రాంతులకు గురయ్యారు. మాస్కులు, లాక్‌డౌన్లు, వ్యాక్సిన్లు మొత్తంగా మన జీవనశైలినే కరోనా మార్చేసింది. దాదాపు రెండేండ్ల పాటు మనం అదే ధ్వనిలో జీవించాం, ఇప్పటికీ జీవిస్తున్నామని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కరోనాకు వ్యాక్సిన్ వచ్చినా ఆ భయం అయితే ప్రజల్లో ఉంది. భారతదేశంలో కొవిడ్ వల్ల మరణించిన వారి సంఖ్య సుమారు 5 లక్షల ఉంది. కాగా, అదే సమయంలో ఓ మౌన హంతకుడు మన మధ్యలో నిశ్శబ్దంగా విలయతాండవం చేస్తున్నాడు ఆ మౌన హంతకుడే క్యాన్సర్.

### క్యాన్సర్ బారిన పడి ఏటా కోటి మంది మృతి

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 1.0 కోట్ల మంది క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. భారత్‌లో 2022లో 9.1 లక్షల మంది క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఇది కొవిడ్ వల్ల మరణించిన వారి సంఖ్య కంటే రెండు రెట్లు ఎక్కువ కాగా, ఏటా సుమారు 1.5 మిలియన్ల కొత్త కేసులు నమోదవుతున్నాయి. అయినా మనం భయపడట్లేదు.

### కొవిడ్ మాదిరిగానే క్యాన్సర్‌పై దృష్టి పెట్టాలి

క్యాన్సర్ అనేది ఒక్కసారిగా బయటపడే వ్యాధి కాదు. ఇది శరీరాన్ని మెల్లగా కొల్లగొడుతుంది. తొలినాళ్లలో లక్షణాలు లేనట్టు ఉండటం వల్ల చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు. కానీ, అప్పటికి వ్యాధి తీవ్రస్థాయిలో ఉంటుంది. మనం కరోనాపై ఎంత సంరక్షణతో ఉన్నామో, అదే దృష్టిని కేన్సర్‌పై చూపించాల్సిన అవసరం ఉంది.

### ముందస్తు జాగ్రత్తలతో ముప్పు తగ్గుముఖం


మధుమేహం, అధిక బరువు, పొగతాగటం, మద్యపానం వంటి జీవనశైలి కారణాలే కేన్సర్‌కు గల ప్రధాన కారణాలు. వ్యాధి ప్రాథమిక దశల్లో గుర్తిస్తే చికిత్సకు అవకాశాలు మెరుగవుతాయి.

### ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహనలేమి..

క్యాన్సర్‌పై ప్రజలలో అవగాహన కొరవడటం, సమయానికి పరీక్షలు చేయించకపోవడం, ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రుల మధ్య సమన్వయ లోపం.. ఇవన్నీ కలిసి కేన్సర్‌ను ప్రాణాంతకంగా మారుస్తున్నాయి.

### నిద్రలేచే సమయం ఆసన్నం

కొవిడ్‌కు వ్యాక్సిన్ వచ్చింది. కానీ, క్యాన్సర్‌కు రాలేదు. దాని(క్యాన్సర్) నుంచి మనల్ని రక్షించేది జాగ్రత్తే. ప్రతి ఏడాది ఒకసారి స్క్రీనింగ్, ఆరోగ్యపరంగా జీవనశైలి, సరైన ఆహారం, వ్యాయామం -ఇవే మన అసలైన ఆయుధాలు. క్యాన్సర్ అంటే చావు కాదు. ఆలస్యం చేస్తే మాత్రం ఖచ్చితంగా ప్రమాదం. ఇప్పుడు నిద్రలేచే సమయం వచ్చింది. ప్రజలందరూ అప్రమత్తమై జాగ్రత్త వహించడం మంచిది.



**- డాక్టర్ రాచమల్ల అరుణ్,**
**సెల్:99125 16604.**

# ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమాజం

- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**




ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమసమాజ వ్యవస్థ సాధ్యమని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. బుధవారం నాడు సిపిఐ పార్టీ శాఖ మహాసభ బండా యాదమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముకుందం చారి చంద్రశేఖర్ రెడ్డి,సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జరుపుల శివ నాయక్, జిల్లెల్ల గూడ కార్యదర్శి రమావత్ పాండు నాయక్,మండల కార్యవర్గ సభ్యులు జాజుల అంజయ్య, శత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ పెట్టుబడిదారులు దోపిడీదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా,ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క లక్షణం అసమాన తలను పెంచి పోషిస్తుందని అన్నారు. ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు పోవాలంటే దోపిడీ పోవాలంటే అసమానతలు లేని దోపిడీ లేని వ్యవస్థ రావాలి అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. అసమానతలు లేని సమసమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కాక తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని, పేదల తరఫున, కష్టజీవుల తరఫున, కార్మికుల తరఫున,శ్రామికుల తరఫున,మహిళల తరఫున, నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడిన విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని అన్నారు. నిరంతర ప్రజా పోరాటాల నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# టీజేఎఫ్ రజతోత్సవాలను విజయవంతం చేద్దాం..

- ఓరుగల్లు జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల నరేందర్, వాంకె శ్రీనివాస్
- ఎలక్ట్రానిక్ అధ్యక్షులు మిట్ట నవనీత్, కార్యదర్శి నిలం శివ పిలుపు

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను విజయవంతం చేద్దామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల నరేందర్, వాంకె శ్రీనివాస్. టిఈఎంజెయూ అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివేలుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదం పుట్టిన ఓరుగల్లు చైతన్యాన్ని మరోసారి చూపించాల్సిన చారిత్రక అవసరం ఉందని అన్నారు. టీజేఎఫ్ రజతోత్సవ సంబరాల గోడపత్రికలను బుధవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, అరుణ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రాపెల్లి ఉపేందర్, తౌటి కామేశ్వర్, తాటిపల్లి నరేష్, డానియల్, అల్లం రాజేష్ వర్మ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్, బండి రవి, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎండీ అమీర్, సహాయ కార్యదర్శి ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు కృష్ణ.చందు.రాజేష్ భూసారపు వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, సుధాకర్, వనం భాస్కర్, ఆర్షం సదానందం,రాజు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం

**మొదటి పేజీ తరువాయి**

ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు.పాలమూరు -రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిషబ్ధంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38,000 కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టగా దానిని రద్దు చేసి మెడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయిందని అవే నిదులతో కృష్ణ నది పై భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, డిండి, ఎస్ఎల్‌బిసి టన్నెల్ అలాగే గోదావరి పై దేవదుల, సీతారామ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేసామని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మరల మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు. ముక్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకి ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకరణం చేయటం జరిగిందని ఈ స్కీం ద్వారా 1450 కోట్ల రూపాయలతో మఠంపల్లి మండలంలో 20500 ఎకరాలు, మేళ్లచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగు లోకి తీసుకొని రావటం జరుగుతుందని 2026 ఆగస్టు నాటికో పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా నాగార్జున సాగర్ లో నీరు లేకపోయినా కృష్ణ నది నుండి నీరు ముక్యాల కాల్వలో నీరు ఎత్తిపోసి రైతులకి సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ, హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకి చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ మూడు స్కీంల్ ద్వారా 71000 ఎకరా లు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ చేస్తే రైతుకి న్యాయ బద్ధంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు.ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకి రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలనీ సూచించారు.పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ని, ఆర్డీవో లకి తెలిపారు.ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియజేయాలనీ సూచించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి సంబంధించిన రైతుల నుండి భూ సేకరణ పనులు పూర్తి చేసి , నష్టపరిహారం అందజేసి ఇరిగెషన్ అధికారులకు అందజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర నిరుపమానం

**మొదటి పేజీ తరువాయి**

గుణపాఠం చెప్పారని, ఉగ్రవాదులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీ మనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆ యుద్ధం సందర్భంగా ఆనాడు అమెరికా, లేదా ఇతర దేశాల మధ్యవర్తిత్వాన్ని ఇందిరా గాంధీ అంగీకరించలేదని గుర్తుచేశారు. భారత దేశ భద్రతను కాపాడుకోవడంలో ఎవరి సూచనలు, మధ్యవర్తిత్వం అక్కరలేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. కశ్మీర్ ఘటనలపై పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో పాటు అందరం కేంద్రానికి, పోరాటం చేస్తున్న వీర జవానులకు అండగా నిలబడ్డామని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో మహాత్మాగాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పీవీ నరసింహారావు విగ్రహాలతో ఈ ప్రాంతం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని, ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21 వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అత్యంత చెత్త మునిసిపాలిటీ మీర్ పేట..!

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి:**

మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ దేశంలోనే అత్యంత చెత్త మునిసిపల్ కార్పొరేషన్ గా నిలిచింది అని మీర్‌పేట తొమ్మిదవ వార్డు బిఆర్ఎస్ ఇన్చార్జి రామిడి నర్సిరెడ్డి ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే నంది హిల్స్ రోడ్డు నెంబర్ 15 నుండి టీచర్స్ కాలనీ భారతి స్కూల్ వరకు మెయిన్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ సిస్టం వెలగక దాదాపు నెల రోజులు అవుతుంది. మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు లేడని ఆరోపించారు. నంది హిల్స్ రోడ్ నెంబర్ 1 నుండి 24 వరకు కరెంటు పోల్స్ పై లైట్స్ కాలిపోయి వాటిని మరమ్మతు చేసే నాధుడు లేకుండా పోయాడు.ప్రధాన రహదారి నుండి మెయిన్ రోడ్డు వరకు వెహికల్స్ లైట్స్ తప్ప, దుకాణాలలో ఉన్న లైట్లు తప్ప, రహదారి వెంట లైట్లు లేక అవస్థలు పడుతున్నారని 9వ వార్డు ఇన్చార్జి నర్సిరెడ్డి ఆరోపించారు.

## కలెక్టర్ సంతకం ఫోర్జరీ!

**మొదటి పేజీ తరువాయి**

వెళ్ళగా, అక్కడ ఇలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదని..నియామక పత్రాలను చూసిన కొందరు అవి నకిలీ నియామక పత్రాలని తేల్చి చెప్పారు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు కంగుతిన్నారు.

### తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు రిక్వేస్ట్..

తాము మోసపోయామని తెలుసుకొని లబోదిబోమంటూ ఎవరిని ఆశ్రయించాలో తెలియక దిక్కు దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు ఉండిపోయారు. ఫేక్ లెటర్ ఇచ్చిన వ్యక్తికి ఫోన్ చేస్తే “రెండు రోజులు ఆగండి..నేను హైదరాబాదులో ఉన్నాను. వచ్చి మీకు ఉద్యోగాల్లో చేర్పించి వెళ్తాను” అంటూ చెప్తున్నారని నిరుద్యోగులు వెల్లడిస్తున్నారు. కాగా, జిల్లా కలెక్టర్ సత్య శారద ఈ ఘటనపై విచారణ చేసి నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు వేడుకుంటున్నారు.

## జూన్‌లోనే 3 నెలల రేషన్..!

**మొదటి పేజీ తరువాయి**

చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు మూడు నెలలకు కావాల్సిన సన్నబియ్యాన్ని సమకూర్చుకునేందుకు సివిల్ సప్లై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజ్ -1, స్టేజ్2 గోదాముల్లో మే నెల పంపిణీకి పోగా ఇంకా ఎన్ని టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు. వీటి ఆధారంగా జూన్, జులై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రేషన్ కోటాను జూన్‌లోనే పంపిణీ చేసేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు. ప్రతినెలా 1.75 లక్షల టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5.25 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్ల నుంచి సన్నబియ్యం నిల్వలను సమీకరించనున్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్ల మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు ఆఫీసర్లు ఆదేశాలు జారీ చేశారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073